నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
సోమవారం | సెప్టెంబర్ 11, 2023 | www.navatelangana.com

15న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-లక్ష్మణచాంద

ఈనెల 15న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను బీడీ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.గంగన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీడీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.2016 జీవనభృతి ఇవ్వాలని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాల నుంచి ఏ ఒక్క బీడీ కార్మికురాలుకు కొత్తగా జీవన భృతి రావడంలేదని తెలిపారు. 2019లో ఎన్నికల్లో ఇచ్చిన హామీని మరిచిపోయారని అన్నారు. మరోసారి ఎన్నికల్లో మోసపూరితమైన వాగ్దానాలు చేయడానికి ముందుకొస్తున్నారని, కార్మికులు నమ్మె పరిస్థితుల్లో లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, భారతి, జమున, కవిత, గంగామణి పాల్గొన్నారు.

17న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

నవతెలంగాణ-సారంగాపూర్



మండలంలోని చించోలి(బి) చౌరస్తాలో మంత్రి నిధులతో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమని జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం కరపత్రాలు విడుదల చేసి మాట్లాడుతూ ఈ నెల 17న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్టు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ మాధవరావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, అడెల్లి ఆలయం చైర్మెన్ అయిటి చందు, సొసైటీ చైర్మెన్ నారాయణరెడ్డి, నాయకులు రాజ్ మహమ్మద్, రమణారెడ్డి, మధుకర్ రెడ్డి, నర్సారెడ్డి, రాజేశ్వర్‌రావు, దళిత సంఘ నాయకులు నాగయ్య, దేవి శంకర్ పాల్గొన్నారు.

విష జ్వరాల విజృంభన..!

- కిటకిటలాడుతున్న ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులు
- పల్లెల్లో అస్తవ్యస్తంగా మారిన పారిశుధ్యం
- దోమల బెడద.. వాతావరణంలో మార్పులు కారణమే

ఉమ్మడి జిల్లాలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. వాతావరణంలో చోటుచేసుకుంటున్న అనూహ్య మార్పులు జనజీవనానికి అవరోధం కలిగిస్తున్నాయి. ఫలితంగా జనాలు వివిధ రకాల జ్వరాల బారినపడుతూ ఆస్పత్రుల పాలవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇంటిలో ఒకరికి జ్వరం సోకితే..ఆయా ఇండ్లలో అందరికీ వస్తుండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఇటీవల వర్షాలు కురిసి తగ్గుముఖం పట్టడం..మళ్లీ ఊపందుకోవడం వంటి పరిణామాలతో దోమల వృద్ధి పెరిగి జ్వరాలు తీవ్రత పెరిగేందుకు కారణమవుతోందని తెలుస్తోంది. ముఖ్యంగా జలుబు, దగ్గు, ఒళ్లునొప్పులు, జ్వరం వంటి లక్షణాలతోనే అధికమంది బాధపడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులతో పాటు ప్రయివేటు ఆస్పత్రులు సైతం జ్వర బాధితులతో కిటకిటలాడుతున్నాయి. ఎక్కువ మంది చిన్నారులు ఈ జ్వరాల బారిపడటం ఆందోళన కలిగిస్తోంది. పల్లెల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉండటం..ఫ్రైడే డ్రైడే వంటి కార్యక్రమాలు అన్ని చోట్ల రెగ్యులర్‌గా చేపట్టకపోవడంతో కూడా జ్వరాలు పెరిగేందుకు కారణమవుతోందని తెలుస్తోంది.



రిమ్స్ ఓపిలో వైద్యం కోసం బారులు రోగులు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాను విష జ్వరాలు వణికిస్తున్నాయి. ఇంటిల్లిపాది వీటి బారినపడటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. పల్లెల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారడం..అపరిశుభ్ర వాతావరణం కారణంగా దోమలు వృద్ధి చెందుతున్నాయి. ఫలితంగా వాటి ప్రభావానికి గురవుతున్న జనాలు ఆస్పత్రుల పాలవుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోంది.ఒక్క ఆదిలాబాద్ జిల్లాలోనే ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు ప్రతి నెలా వెయ్యికి పైగా మంది ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్సలు తీసుకుంటున్నాయి. ఇక ప్రయివేటు, ఆర్ఎంపీల వద్ద లెక్కలేదు. రిమ్స్‌లోని పలు వార్డులతో పాటు చిన్నారుల వార్డులో ఒకే మంచంపై ఇద్దరు పిల్లలను ఉంచి చికిత్సలు అందించాల్సి వస్తోంది. ఇదే మాదిరి పలు ప్రయివేటు ఆస్పత్రుల్లోనూ పడకలు సరిపోని పరిస్థితులు కనిపిస్తున్నాయి. జ్వరాల తీవ్రత అధికంగా కనిపిస్తున్నా అధికార యంత్రాంగం దృష్టిసారించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి

డా.క్రాంతికుమార్, జనరల్ ఫిజీషియన్ రిమ్స్, ఆదిలాబాద్



ప్రస్తుతం వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. మరోపక్క ఇంటి పరిసరాల్లో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండటం కారణంగా దోమలు వృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుంది. పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి. డ్రైన్లు, ట్యాంకుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలి. ఇంటిలో దోమలు తెరలు అందుబాటులో ఉంచుకుంటే బాగుంటుంది. అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి.

గతంలో ఇంటింటి సర్వే ద్వారా జ్వర బాధితులకు ప్రత్యేక కిట్లు అందించిన అధికారులు తాజాగా ఆ దిశగా దృష్టిసారించడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

వాతావరణంలో మార్పులు కారణమే

నెల రోజుల క్రితం భారీ వర్షాలు కురవడం..మళ్లీ సుమారు పక్షం రోజుల వరకు విపరీతమైన ఎండలు ఉండటం..తాజాగా వారం రోజుల నుంచి మళ్లీ వర్షాలు కురుస్తుండటం కారణంగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వాతావరణం చల్లదనంగా ఉండటం.. పల్లెల్లో పారిశుధ్యంలోపం కారణంగా దోమలు వృద్ధి చెందడం మూలంగా జలుబు, దగ్గు, జ్వరం, గొంతునొప్పి, కళ్ల మంటలు వంటి వ్యాధుల బారిపడుతున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు సుమారు 35వరకు డెంగ్యూ కేసులు నమోదు కాగా టైఫాయిడ్, విష జ్వరాలు వంటివి నమోదవుతున్నాయి. ఫలితంగా జనం అవస్థలు పడాల్సి వస్తోంది. ఉమ్మడి జిల్లాలో ప్రతి ఏటా జ్వరాల తీవ్రత అధికంగానే కనిపిస్తోంది. తాజాగా వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత వీటి తీవ్రత మరింత అధికంగా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పల్లెల్లో ప్రతి శుక్రవారం, మంగళవారం ఫ్రైడే డ్రైడే వంటి కార్యక్రమాలు చేపట్టాలని వైద్యశాఖ నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. కొన్నిచోట్ల రెగ్యులర్‌గా చేపడుతున్నా..మరికొన్ని చోట్ల జరగడం లేదని తెలుస్తోంది. ఫలితంగా పారిశుధ్యం లోపించి దోమలు వృద్ధి చెందేందుకు కారణమవుతోందనే ఆరోపణలున్నాయి.

ఏఐఆర్ఎం జాతీయ మహాసభలు విజయవంతం చేయాలి

- టీఏజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఈనెల 19నుంచి 21 వరకు తమిళనాడు రాష్ట్రంలోని నామక్కాల్ పట్టణంలో జరిగే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలనీ తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం సుందరయ్య భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడి వివరాలు వెల్లడించారు. ఈ జాతీయ మహాసభలకు 29 రాష్ట్రాల నుంచి 1100 మంది ప్రతినిధులు, జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఉబర్‌లోని ఆదివాసీల సమస్యలు అటవీ హక్కుల చట్టం అమలు, భారత రాజ్యాంగం కల్పించిన ఆదివాసీ హక్కులు ప్రభుత్వాల అమలు గురించి చర్చించి తీర్మానాలు చేస్తారని తెలిపారు. జిల్లా నుంచి ఈ మహాసభలకు ఐదుగురు ఎంపిక అయ్యారని అన్నారు. జిల్లాలోని ఆదివాసుల సమస్యలు మహాసభల దృష్టికి తీసుకువస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఉయిక విష్ణు, ఉపాధ్యక్షులు ఆత్రం కిష్టన్న నాయకులు రవి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



నవతెలంగాణ-కడెం

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని బీఆర్ఎస్ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని మల్లన్నపేట్ నుంచి లింగాపూర్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి లింగాపూర్ పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా, లింగాపూర్ సర్పంచ్ ఆకుల బాలవ్వ లచ్చన్న, నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

12న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 12న జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జిల్లాస్థాయి అండర్-14, 17 బాలబాలికల అథ్లెటిక్స్ జిల్లాస్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సీహెచ్ కాంతారావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 17 సంవత్సరాల విభాగంలో 1-1-2007 తర్వాత పుట్టిన వారు, 14 సంవత్సరాల విభాగంలో 1-1-2010 తర్వాత జన్మించిన వారు పాల్గొనవచ్చని తెలిపారు. క్రీడాకారులు సంబంధిత వయసు ధ్రువీకరణ పత్రం బోనాఫైడ్‌తో ఉదయం 9 గంటలకు స్టేడియంలో రిపోర్ట్ చేయాలని సూచించారు. అదేవిధంగా జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఖేలో ఇండియా ఉమెన్, అండర్ 14, 16, 18, 20 విభాగాల్లోని బాల బాలికలకు నిర్వహించే జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీల క్రీడాకారులు హాజరుకావాలని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. రాజేష్ తెలిపారు. పూర్తి వివరాలకు 9493534163, 9492136510 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భీంరావు అన్నారు. ఆదివారం మండలంలోని కాండ్లీ గ్రామంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. కలుషిత నీరు తాగకుండా, వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. వర్షాకాలంలో వ్యక్తిగత శుభ్రతతో పాటు మన ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది దేవిదాస్, శంకర్, అనిత, రుచిత, ఆశ వర్కలు, మణి, సవిత పాల్గొన్నారు.

భూమిలేని పేదలకు భూములు పంచాలి

- రోజు కూలీ రూ.600లకు పెంచాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు : పద్మ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

భూమిలేని పేదలకు భూములను పంచాలని, రోజు కూలీ రూ.600 పెంచి ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బి.పద్మ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో జరిగిన సెమినార్‌లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా సంఘం జిల్లా కార్యదర్శి లంక రాఘవులు జెండా ఆవిష్కరణ చేసి అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బి.పద్మ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధిహామీ చట్టానికి బడ్జెట్‌లో కోతలు విధుస్తూ ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చడానికి, ఉపాధిహామీ చట్టాన్ని ఎత్తివేయడానికి కుట్ర చేస్తుందని విమర్శించారు. ఉపాధిహామీ చట్టానిన పకడ్బందీగా అమలు చేసి బడ్జెట్‌లో నిధులు పెంచి, 200 రోజులు పని దినాలు కల్పిస్తూ పట్టణ ప్రాంతాల్లో అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. భూమిలేని ప్రతి పేద కుటుంబానికి 3 ఎకరాల భూమి పంచాలని, పెరుగుతున్న నిత్యావసర ధరలని నియంత్రించాలని అన్నారు. సుప్రీం కోర్టు చెప్పినట్టు సమాన పనికి సమాన వేతనం రోజు కూలీ రూ.600లకు పెంచాలని డిమాండ్ చేశారు. పేదలకు రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచాలని, గృహలక్ష్మి పథకం ఆర్థిక సాయం రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు స్వామి, జిల్లా కార్యదర్శి లంక రాఘవులు, నాయకులు ఆశన్న, పోచ్చక్క, రవి, చింటు, రాజక్క, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్ పాల్గొన్నారు.



గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం



నవతెలంగాణ-సారంగాపూర్

స్వర్ణ వాగులో గల్లంతైన వ్యక్తి మృత దేహం లభ్యమైనట్టు ఏఎస్సై వసంత్ తెలిపారు. బుధవారం మండలంలోని యకర్‌పల్లె గ్రామానికి చెందిన ఖోకాలే అనిల్(20) యువకుడు స్వర్ణ వాగులోకి చేపలు పట్టడానికి వెళ్లి గల్లంతయ్యాడు. ఆదివారం గొడిసెర సమీపంలోని స్వర్ణ వాగులో అతని మృతదేహం తెలడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. ఏఎస్సై వసంత్ సంఘటన స్థలానికి చేరుకుని జలరుల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహం కుళ్లిపోవడంతో నిర్మల్ జిల్లా ప్రభుత్వాస్పత్రి వైద్యులు వేణుగోపాల కృష్ణ అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు.

న్యూ అగ్రజ టౌన్‌షిప్‌లో వసతులు కల్పించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని న్యూ అగ్రజ టౌన్‌షిప్‌లో మౌళిక వసతులు కల్పించాలని న్యూ అగ్రజ టౌన్‌షిప్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంబ్లే విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం అసోసియేషన్ సమావేశం నిర్వహించి పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూ అగ్రజా టౌన్‌షిప్‌లో మౌలిక వసతులైన విద్యుత్, మురికి కాలువ, రిటైనింగ్‌వాల్, వాటర్ ట్యాంక్ తదితర సౌకర్యాలు వెంటనే చేపట్టేల చర్యలు తీసుకోవాలని కోరారు. ప్లాట్లు కొనుగోలు చేసి పూర్తి డబ్బులు చెల్లించిన వారికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసేల తహసీల్దార్‌ను నియమించాలన్నారు. 90 రోజుల తర్వాత డబ్బులు చెల్లించిన వారందరికీ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జలంధర్ రెడ్డి, సభ్యులు నర్సింగ్ రావ్, కృష్ణ, సంతోష్ పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి వలసలు

- బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్

నవతెలంగాణ-బోథ్

తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుపుతూ అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచేలా ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు వస్తున్నారని బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ మాజీ ఎంపీటీసీ, వార్డు సభ్యులు, నాయకులు చేరారు. వారికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అనిల్ జాదవ్ మాట్లాడుతూ రాజకీయంలో వచ్చినప్పటీ నుంచి కార్యకర్తగా చేరి పార్టీలో పని చేశాని తెలిపారు. పార్టీలో చేరిన వారికి సమూచిత స్థానం ఉంటుందన్నారు. మండలంలో అన్ని రకాల అభివృద్ధి పనులు జరిగేల తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్ యాదవ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి, తిరుమల్‌గౌడ్, నిమ్మల ప్రితమ్ రెడ్డి, డా.జహీర్, మల్లెపూల సుభాష్, సునీత, రోహిదాస్, మహేందర్, సుభాష్, డా.స్వామి, ముండే పాండురంగ్, అలంకొండ ప్రశాంత్, లింగారెడ్డి, బొడ్డు శ్రీనివాస్, వినయ్, ముండే ఈశ్వర్, బాబులాల్, బాపిరెడ్డి, ముబీన్, అబ్దుల్ సాబిర్ పాల్గొన్నారు.



చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-సారంగాపూర్



పురుగులమందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని ఆలూరు గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. గజ్జ చిన్న లస్మన్న(55) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. శనివారం పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబీకులు వెంటనే నిర్మల్‌లోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు. భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కృష్ణా సాగర్‌రెడ్డి తెలిపారు.

పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడిగా సత్యనారాయణగౌడ్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా పీఆర్టీయూ నూతన అధ్యక్షుడిని ఆదివారం ఎన్నుకున్నారు. కాగా అధ్యక్షుడి ఎన్నిక కోసం సత్యనారాయణగౌడ్, నర్ర నవీన్ యాదవ్‌లు పోటీపడ్డారు. కాగా ఎన్నికకై మొత్తం 92 ఓట్లలో 88 మంది తమ ఓటును వినియోగించుకున్నారు. నర్ర నవీన్ యాదవ్‌కు 14 ఓట్లు వచ్చాయి. సత్యనారాయణగౌడ్‌కు 74 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. ఎన్నికల అధికారులుగా నిర్మల్ జిల్లా పీఆర్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేదంర్ బాబు, రమణరావులు వ్యవహరించారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సత్యనారాయణగౌడ్‌ను సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి రవిందర్, సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-బోథ్



బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌కు విన్నవించారు. ఆదివారం దీక్ష శిబిరంలోని ఆయనకు వినతిపత్రం అందించి సమస్యలు తెలియజేశారు. బోథ్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయం సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకేళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు తుల శ్రీనివాస్, ప్రీతంరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ జహీర్, నాయకులు వినయ్, ప్రశాంత్ రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

అంగన్‌డీల సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-నార్నూర్



ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడం లేదని మండల కేంద్రంలో ఆదివారం స్థానిక సర్పంచ్ గజానంద్‌నాయక్‌కు అంగన్‌వాడీలు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏండ్లుగా అంగన్‌వాడీ టీచర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నా ప్రభుత్వం కనీస వేతనం, పెన్షన్, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, ఇలా అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం కోసం తాము నిరవధిక సమ్మెకు వెళ్తున్నామని అంగన్‌వాడీ జెఏసి ఆధ్వర్యంలో సర్పంచ్‌కు సమ్మె నోటీసు ఇచ్చారు. ఇందులో పీఏసీఎస్ డైరెక్టర్ కాంతారావ్ దుర్గే, షేక్ అహ్మద్, మహేందర్, దుర్గే, అంగన్‌వాడీ టీచర్లు శీలాబాయి, సంగీతబాయి, కవిత, కళ ఉన్నారు.

సంఘాలు ఐక్యతకు పాటుపడాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సంఘాలు, కులాల మధ్య ఐక్యతకు పాటుపడాలని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్టీయూ భవన్‌లో ఏర్పాటు చేసిన ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరా మహోత్సవంలో రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మెన్ పిట్ల రవీందర్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకరం చేయగా వారిని సత్కరించి అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల రాజకీయాలకు తావివ్వకుండా అన్ని కులాలు, మతాలను మమేకం చేస్తూ అభివృద్ధిలో ముందుకు పోతున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు. ముదిరాజ్ సమాజ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యేగా తనవంతు పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. కార్యవర్గంలో యువతకు అవకాశాలు కల్పించడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ముదిరాజ్ సమాజం మరింత ఆర్థికంగా అభివృద్ధి సాధించే దిశగా ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించాలని అన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని వసతులు కల్పించిందని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బీసీ స్టడీ సర్కిల్ ఉచిత శిక్షణ తరగతుల యువకులు సద్వినియోగం చేసుకొవాలని కోరారు. మహిళలకు సైతం జోగు ఫౌండేషన్ తరపున ఉచిత కుట్టు మిషన్ క్యాంపులు ఏర్పాటు చేసి మిషన్లను అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల రవీందర్, బొజ్జ నారాయణ, శివయ్య, సత్యనారాయణ, దారవేణి రాము, దార్శా రవి, బొజ్జ సంతోష్, బుట్టి శివకుమార్, సలేంద్ర రాజు పాల్గొన్నారు.

మున్నూరు కాపుల అభివృద్ధికి కృషి



- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

నవతెలంగాణ-బాసర

మున్నూరు కాపుల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఆదివారం సరస్వతిదేవి అమ్మవారి సన్నిధిలో మున్నూరు కాపు సంఘ సభ్యులు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మున్నూరు కాపుల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆయనకు సంపూర్ణ మద్దతు తెలిపాలని కోరారు. సరస్వతి పుణ్యక్షేత్రంలో మున్నూరుకాపు నిత్యాన్న సత్ర నిర్మాణానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కొర్వా శ్యామ్, మున్నూరుకాపు సంఘ సభ్యులు రోళ్ల రమేష్, తోట కృష్ణ, కొట్టే హనుమండ్లు పాల్గొన్నారు.

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి దరఖాస్తుల వెల్లువ

నవతెలంగాణ-అదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా దరఖాస్తులు చేసుకునేందుకు గడువు ముగిసింది. దరఖాస్తులకు ఆదివారం చివరి రోజు కావడంతో దరఖాస్తులు వెల్లువేత్తాయి. ఆదివారం ఒక్కరోజే భారీగా దరఖాస్తులు చేసుకున్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ముఖ్యకార్యకర్తలు కలిసి ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో తమ దరఖాస్తును అందజేశారు. అదిలాబాద్ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆదిలాబాద్ గడ్డపై బీజేపీ జెండా ఎగరడం కాయమని అన్నారు. అలాగే ఆదిలాబాద్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కోసం మున్సిపల్ చైర్మెన్ స్వర్గీయ లాలా రాధేశ్యం సోదరుడు, ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు లాలా మున్నా దరఖాస్తు చేసుకున్నారు. అలాగే బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ కన్వీనర్, రాష్ట్రీయ హిందు పరిషత్ జిల్లా అధ్యక్షుడు లంక శ్రీను దరఖాస్తు చేసుకున్నారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి (ఓబీసీ మోర్చా) గటిక క్రాంతి కుమార్ దరఖాస్తు చేసుకున్నారు. బీజేపీ తరపున మైనారిటీకి చెందిన ఎస్‌కె ముఖీమ్ ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఎమ్మెల్యే అభ్యర్థుల సంఖ్య పెరిగింది. టికెట్ ఎవరికి వస్తుందోనని ఆసక్తి నెలకొంది.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో

భూపోరాటాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం పార్టీ కార్యాలయం నుంచి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, తెలంగాణ విముక్తికోసం 1946 నుంచి 1956 వరకు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అలుపెరుగని పాత్రను పోషించారని అన్నారు. విస్నూర్ రామచంద్రారెడ్డి భూస్వామికి వ్యతిరేకంగా కొంగునడుముకు చుట్టీ పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో భూమిలేని నిరుపేదలందరికీ 3 ఎకరాల భూమి పంచినప్పుడే ఐలమ్మకు నివాళ్లర్పించే యోగ్యతా రాష్ట్ర ప్రభుత్వానికి వస్తుందని లేకుంటే రాదని అన్నారు. కుల, మతాలకు అతీతంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని మతం రంగు పులిమి ఆ పోరాటంతో ఎలాంటి సంబంధం లేని బీజేపీ ఆ మహత్తర పోరాటానికి మతం రంగు పులిమి ఓట్ల రాజకీయానికి తెరలేపారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు, కార్మికులు, కాంట్రాక్టు ఉద్యోగులు, చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాడి భూములు, ఉద్యోగాలు వేతనాల పెంపు, పర్మినెంట్ సాధించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లంక రాఘవులు, పూసం సచిన్, సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, ముఖినేపల్లి గంగన్న, ఆత్రం కిష్టన్న, నాయకులు లంక జమున, శకుంతల, విజయ, పంచపూల, పండుగ పోచ్చన్న, ధొనిపెల్లి స్వామి, డి.ఆశన్న, కె.ఆశన్న, అఖినపెల్లి లస్మన్న, హైదర్, ఇంద్రాజీ, ప్రభు, ఎన్.స్వామి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హాయంలోనే గ్రామపంచాయతీల అభివృద్ధి



నవతెలంగాణ-నార్నూర్

బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందాయని జెడ్పీ చైర్మెన్ రాథోడ్ జనార్ధన్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. ఆదివారం మండలంలోని మాన్కాపూర్ గ్రామపంచాయతీ నూతన భవన ప్రారంభోత్సవానికి ముఖ్యఅథితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. పాలన సౌలభ్యం కోసం నూతనంగా పంచాయతీలకు భవనాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. మాన్కాపూర్ నుంచి నాగల్‌కొండ వరకు బీటీరోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.3 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. ముందుగా గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించే షేడ్ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం గ్రామాన్ని అభివృద్ధి పరచిన సర్పంచ్ రాథోడ్ సావీందర్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కనక మోతుబాయి, సర్పంచ్ రాథోడ్ సావీందర్, గ్రామపటేల్ రూప్‌దేవ్, ఏఎంసీ వైస్ చైర్మెన్ తొడసం నాగోరావ్, జడ్పీ సీఈఓ రాథోడ్ రాజేశ్వర్, సీనియర్ నాయకులు యూనీస్ అక్బానీ, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, పార్టీ మండల అధ్యక్షుడు హన్మంత్ రావ్, ఎంపీటీసీలు అబెదా ఖానం, రేణుక దిలీప్, కళావతి ఉత్తం, సర్పంచులు గజానంద్ నాయక్, యాదవ్‌రావ్, నాయకులు కనక ప్రభాకర్, కార్యదర్శి లవ్‌కుమార్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

హోర్డింగ్ బోర్డులో ఉన్న వంతెన లైవ్‌లో ఎక్కడుంది..?

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



చేయని పనిని చేసినట్లు చూపిస్తూ, ఓట్ల కోసం రాజకీయం చేసే బీఆర్ఎస్ నాయకులు ప్రజలను మోసం చేయవద్దని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ ప్రజలు ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి వంతెన కేవలం ఎమ్మెల్యే తన ప్రచార హోర్డింగ్‌ల్లో మాత్రమే కనిపిస్తున్నాయని, నిజంగా వంతెన నిర్మాణం జరగకపోవడం శోచనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం రైల్వే ఓవర్ బ్రిడ్జి, అండర్ బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాలను పార్టీ నాయకులతో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గండ్రత్ సుజాత మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదిలాబాద్‌లో ప్రచార హోర్డింగుల్లో మాత్రం అభివృద్ధి పనులను చూపిస్తున్నారని, కానీ పట్టణంలో వంతెన ఎక్కడ నిర్మించినట్లు కనబడటం లేదని పేర్కొన్నారు. గుంతలు తవ్వి పిల్లర్ల ఫోటోలు పెట్టి వంతెన పూర్తయిందని ఓట్ల కోసం ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. వంతెన నిర్మాణ ప్రాంతాల్లో బాధితులకు ఇంతవరకు నష్టపరిహారం అందించలేదని పేర్కొన్నారు. నష్టపరిహారం ఇచ్చేంత వరకు పనులను ఎక్కడ మొదలు పెట్టనివ్వద్దని బాధితులకు సూచించారు. వంతెన మేం తెచ్చామంటే మేము తెచ్చామని బీఆర్ఎస్, బీజేపీ చెప్పుకున్న నాయకులు వంతెన నిర్మాణ నిధులు తీసుకువచ్చేందుకు ఎందుకు పోటీ పడటం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ అల్లూరి సంజీవ్‌రెడ్డి, జైనథ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మునిగెల విఠల్, మాజీ ఎంపీటీసీ వెంకటి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సొసైటీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అంబకంటి అశోక్, టౌన్ ప్రసిడెంట్ గుడిపెల్లి నగేష్, వర్కింగ్ ప్రసిడెంట్ భూపెల్లి శ్రీధర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆనంద్‌రావు, ఆదిలాబాద్ మండల అధ్యక్షులు సంజయ్, భూమరెడ్డి, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు, కాంగ్రెస్ కార్యకర్తలు మహిళ నాయకురాళ్లు, వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాలకు అన్ని పార్టీలు ప్రాధాన్యాతనివ్వాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



అణగారిన వర్గాలకు అన్ని పార్టీలు ప్రాధాన్యాతనివ్వాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేష్ మహారాజ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ భవనంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టెబుల్ సమావేశంలో 7శాతం లేని అగ్రకులాలకు 7 పార్టీల నాయకత్వమా..అనే అంశంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు శాతం లేని అగ్రకుల పార్టీలు అధినాయకత్వం మొత్తం కూడా ఆ వాళ్ల చేతుల్లో పెట్టుకుంటూ బీసీ, ఎస్సీ, ఎస్టీలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలతో పాటుగా మిగతా పార్టీలన్నీ మీ పార్టీ అధినాయకత్వాన్ని అణగారిన వర్గాలకు అప్పచెప్పాలని లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని బీసీ, ఎస్సీ, ఎస్టీలు అడ్డుకుంటామని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌక్‌లో ధర్నా, దిష్టిబొమ్మ దహన కార్యక్రమాలను చేపట్టనున్నట్టు తెలిపారు. దీనికి ప్రజాసంఘాలు కుల సంఘాలు మానవతావాదులు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వాదులందరూ కూడా మద్దతు తెలిపి నిరసనలో పాల్గొనాలని అన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్, మాదిగ జాగృతి సంఘం జిల్లా కో కన్వీనర్ డా.రవికాంత్, డీఎస్పీ వివిధ మండలాల నాయకులు, బరుకుంటి రాజీవ్, కరాడి గంగన్న, బండారి సంతోష్, కడదారపు అముల్, గొంటి ముక్కుల ఓమన్న, బీక్కి దత్తు, తోంటికూరి సంతోష్, విను కుమార్ ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

నవతెలంగాణ-ఉట్నూర్



ఉత్తమ ఉపాద్యాయుడుగా ఎంపికైన పవార్ వినోద్ కుమార్‌ను ఉట్నూర్ సాహితీ వేదిక, బంజారా రచయితల సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో సత్కరించారు. ఆదివారం స్థానిక ప్రెస్‌భవన్‌లో ఆయనకు పూలమాలలు వేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉట్నూర్ సాహితీ వేదిక, బంజారా రచయితల సంఘాల గౌరవ అధ్యక్షుడు, ఐటీడీఏ ఈఈ రాథోడ్ భీంరావు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి విజ్ఞానవంతులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఆదర్శనీయమన్నారు. సాహిత్య ఆధ్యాత్మిక రంగంలో రాణిస్తూ సామాజిక మార్పుకోసం కోసం ఉపాధ్యాయుడు వినోద్ కుమార్ విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సాహితీ వేదిక అధ్యక్షుడు జాదవ్ బంకట్ లాల్, ఇందల్ సింగ్, నాయకులు ఆత్రం మోతీరామ్, జాదవ్ మురళీ, పరమేశ్వర్ ఉన్నారు.

టెట్ పరీక్షకు 33 పరీక్ష కేంద్రాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఈ నెల 15న జరగనున్న టీఎస్‌టెట్ 2023 పరీక్షకు ఆదిలాబాద్ జిల్లాలో 33 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు డీఈఓ ప్రణీత ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో 10వేల 840 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్టు తెలిపారు. అభ్యర్థులు వారి హాల్ టికెట్ పైన ఫోటో ఐడేంటిఫికేషన్ లేకపోతే దానిపై ఫోటో అతికించి గజిటెడ్ ఆఫీసర్ సంతకం తీసుకోవాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా డీఈఓ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

నూతన మున్సిపల్ కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణ ప్రజల సౌకర్యార్థం గతంలో ఎన్నడూ లేని విధంగా కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. పట్టణంలో నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయ భవనంలో ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే సతీ సమేతంగా హోమంలో పాల్గొని, వేద పండితుల సమక్షంలో ప్రత్యేకపూజలు జరిపారు. మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్‌తో పాటు మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు. సర్వమత ప్రార్థనలలో భాగంగా ఆయా మత పెద్దలు ప్రార్థనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదిలాబాద్ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో సాగుతోందని అన్నారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం నూతన మున్సిపల్ కార్యాలయాన్ని అన్ని సౌకర్యాలతో నిర్మించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. త్వరలోనే మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా కార్యాలయాన్ని లాంచనంగా ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ జహీర్ రంజాని, కమిషనర్ శైలజ, పార్టీ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, కౌన్సిలర్ అశోక్ స్వామి, లక్ష్మణ్, నాయకులు లక్ష్మణ్, శ్రీలత, మిషు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ నరేందర్, డీఈ తిరుపతి పాల్గొన్నారు.

ఏజెన్సీ నుంచి ఏజెన్సీకే బదిలీలు చేపట్టాలి



నవతెలంగాణ-ఉట్నూర్

ఉపాధ్యాయ బదిలీల్లో గిరిజన ఉపాధ్యాయులకు ఏజెన్సీ టూ ఏజెన్సీ ప్రాంతాలకే కేటాయించాలని ఉపాధ్యాయ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం గిరిజన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని జెడ్పీ చైర్మెన్ రాథోడ్ జనార్ధన్ ఇంటి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘ నాయకులు సుగుణ, చంద్రకాంత్, రవి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో జీఓ నెంబర్ 3కు చట్టబద్ధత కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను ఏజెన్సీ టూ ఏజెన్సీకె కేటాయించాలన్నారు. ఆదివాసీ, గిరిజన ప్రాంతంలో ఐదవ షెడ్యూల్డ్‌లో ప్రత్యేక హక్కులు, చట్టాలను కాపాడాలని కోరారు. జీఓ నెం.317ను ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో నిలివేయాలన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ నాయకులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు రామారావు, గణేష్ ఉన్నారు.

అన్సర్ పాషాకు సౌత్ ఇండియా ఐకానిక్ టీచర్ అవార్డు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉపాద్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం గుంటూరులోని నెక్స్ట్ జనరేషన్ ఇంటర్నేషనల్ హైస్కూల్‌లో సౌత్ ఇండియా ఐకానిక్ టీచర్ అవార్డు కార్యక్రమాన్ని నిర్వహించారు. గుంటూరు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీ, డీఎస్పీ, పట్టణ ప్రముఖులు విద్యావేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ పట్టణంలో విన్నర్స్ పాఠశాల హిందీ అధ్యాపకులు షేక్ అన్సర్ పాషా సౌత్ ఇండియా ఐకానిక్ టీచర్ ఎంపిక కాగా వారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అన్సర్ పాషాకు అవార్డు రావడంతో పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

ఘనంగా జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తలమడుగు

తలమడుగు జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి జన్మదిన వేడుకలను తన స్వగృహంలో మండల కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టిన రోజును ఇలా మండల ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల మధ్య నిర్వహించుకోవడం ఆనందగా ఉందని అన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు, ఇతర పార్టీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



బోర్ వెల్ ఏర్పాటుతో నీటి సమస్య పరిష్కారం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



బోర్ వెల్ వేయడం వల్ల కారునివాసుల నీటి సమస్య తీరిందని ఎంపీపీ మల్లికార్జున్ అన్నారు. మండలంలో ఈదులవాడ గ్రామపంచాయతీ పరిధిలోగల కొమ్ముగూడలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన బోర్వెల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా తాగునీరు వస్తుందని, అయితే బయటకి నీళు వాడుకోవడానికి ఎస్సీ కాలనీ వాసులు కొంత ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వారి ఇబ్బందిని గుర్తించి బోర్ వెల్ వేయించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ అలి బిన్ అహ్మద్, గ్రామ సర్పంచ్ భీమేష్, నాయకులు సురేష్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కాగజ్‌నగర్



మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేంసాగర్‌రావును సిర్పూరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆదివారం సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల స్ట్రాటజీ కమిటీ ఛైర్మన్‌గా ప్రేంసాగర్‌రావును నియమించడంతో వీరు మంచిర్యాలకు వెళ్లి ఆయనను ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో పీసీసీ సభ్యులు కోరళ్ల కృష్ణారెడ్డి, డీసీసీ ఓబీసీ ఛైర్మన్ దాసరి వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీవర్ధన్, నాయకులు శంశోద్దీన్, శైలేష్‌చారి, అఖిల్, ఇజ్రాయిల్, తేజరెడ్డి, కౌశిక్, చందు ఉన్నారు.

మోకాళ్లపై నిలబడి భగీరథ కార్మికుల నిరసన

- కొనసాగుతున్న నిరవధిక సమ్మె



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తమ డిమాండ్లు పరిష్కరించాలని మిషన్ భగీరథ కార్మికులు చేస్తున్న సమ్మె 9వ రోజు కలక్టరేట్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అల్లూరి లోకేష్ లింగయ్యలు మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించి సమ్మె విరమించేలా చూడాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సింది పోయి యాజమాన్యాలు బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది సరైన విధానం కాదని హెచ్చరించారు. రానున్న రోజుల్లో కార్మికుల సమ్మెను మరింత ఉధృతం చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎవరెస్టు కంపెనీ కార్మికులు ప్రేమదాస్, రాజు, గోకుల్, గౌతం, ప్రకాష్, వినోద్, యోగి, బాలేష్, లింగయ్య, వెంకటేష్, హరీష్, సందీప్, అంజి, ప్రవీణ్, దయానంద్, జైపాల్, సురేష్, భాస్కర్, గౌతం, బిట్టు, రవి, వేణు, కుమార్, చందు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాటం చేస్తాం

- 14వ రోజు కొనసాగిన రిలే దీక్షలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తమ సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 14వ రోజు కలెక్టరేట్ ఎదుట చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాటం చేస్తామని తెలిపారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం 14 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి విద్యావ్యవస్థపై కనీసం అవగాహన కూడా లేదని ఆరోపించారు. వెంటనే స్పందించి కనీస వేతన విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తుకారాం, కోశాధికారి నగేష్, మీడియా ప్రతినిధి గేడేకార్ సంతోష్ కుమార్, అధికార ప్రతినిధి పవన్, నాయకులు సందీప్, శ్రీనివాస్, మహేష్, రాజేష్, రమణ, తిరుమల, మమత పాల్గొన్నారు.

జనక్ ప్రసాద్‌కు టికెట్ కేటాయించాలని తీర్మానం



నవతెలంగాణ-నస్పూర్

రామగుండం కాంగ్రెస్ అంసెంబ్లీ టికెట్ కార్మిక నాయకుడు జనక్ ప్రసాద్‌కు కేటాయించాలని ఐఎన్‌టీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ తీర్మాణించింది. ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు ఆధ్వర్యంలో ఆదివారం సిసిసి శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రకటించారు. కార్మికుల హక్కులకై నిరంతరం పోరాడే నాయకుడు జనక్ ప్రసాద్ అని, ఆయనను అసెంబ్లీకి పంపిస్తే కార్మికుల సమస్యలపై గళం విప్పి హక్కులు సాధిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇతన్ని వేజ్ బోర్డ్ శాశ్వత సభ్యులుగా నియమిస్తే కార్మికులకు 19శాతం ఇంక్రిమెంట్ సాధించరన్నారు. ఇలాంటి కార్మిక నేతను అసెంబ్లీకి పంపించడం కోసం సీటు కేటాయించాలని అధిష్టానాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు భీం రావు, సమ్ము రాజయ్య, గరిగే స్వామి, చిన్నయ్య, మహేష్, వెంకటేశ్వర్లు శ్రీనివాస్, వెంకటస్వామి, వెంకటేష్ పాల్గొన్నారు.

11 నుంచి అంబేద్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన

నవతెలంగాణ-నస్పూర్

భారతదేశ రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డా.బీ.ఆర్.అంబేద్కర్ దంపతుల జీవిత చరిత్రను నాటక ప్రదర్శన 11, 12, 13 తేదీలలో నిర్వహిస్తున్నట్టు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అభ్యుదయ ఆర్ట్ అకాడమీ, సంఘం శరణం గచ్చామి వారిచే జీవిత చరిత్రను మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిసత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో11న, బెల్లంపల్లిలో 12న, చెన్నూర్‌లో 13న నాటక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని, ప్రజలందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సమాజానికే ఆదర్శం చాకలి ఐలమ్మ పోరాటం

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్
- ఘనంగా 38వ వర్ధంతి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ యావత్ సమాజానికే ఆదర్శమని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్ కొనియాడారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పీటీసీ నాగేశ్వర్‌రావుతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధిపత్య పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఆత్మగౌరవ రణ నినాదాన్ని ఎత్తుకొని దొరల గడిలను చీల్చిన వీరవనిత ఐలమ్మ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత గతంలో రాష్ట్రం కోసం పోరాడిన అనేకమందికి గుర్తింపు ఇస్తున్న విషయం తెలిసిందే అని గుర్తు చేశారు. అందులో భాగంగా తెలంగాణ ఉద్యమంలో సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మను గుర్తు చేసుకోవడం ఎంతో అవసరం అన్నారు. ఒక పేద కుటుంబం నుంచి వచ్చి అప్పుడున్న పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అటువంటి గొప్ప వ్యక్తుల పోరాట స్ఫూర్తి తెలంగాణకు ఆదర్శంగా నిలిచిందని అందులో నుంచి చిగురించిన ఆకాంక్ష నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా ఇన్‌ఛార్జి అధికారిని రమాదేవి, జడ్పీటీసీ నాగేశ్వరరావు, ఎంపీపీ మల్లికార్జున్, సింగల్విండో ఛైర్మన్ అలీ బిన్ అహమద్ పాల్గొన్నారు.



రెబ్బెన : మండలంలోని గోలేటి రజక యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కడతల మల్లయ్య హాజరై మాట్లాడుతూ తెలంగాణ వీరవనిత, సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన యోధురాలని అన్నారు. కార్యక్రమంలో రజక యువజన సంఘం నాయకులు ఓరగంటి రంజిత్, రాచకొండ శేఖర్, మాత్రాజ్ రవి, వినయ్, మాజీ జెడ్పీటీసీ ఆజ్మెర బాబురావు, మాజీ ఎంపీటీసీ సురేందర్ రాజు, ఎంఆర్‌పీఎస్ నాయకులు ప్రభాకర్, రజక సంఘం నాయకులు పోశన్న, రవి పాల్గొన్నారు.

బుద్ధ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

- భారతీయ బౌద్ధమహా సభ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

బుద్ధ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బౌద్ధ ఉపాసకులకు గౌరవ వేతనం చెల్లించాలని, భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ డిప్యూటీ కలెక్టర్ గడపలే ప్రభాకర్ కోరారు. జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమిలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రత్యేక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. బుద్ధుని మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని అప్పుడే శాంతి, సౌఖ్యం కలుగుతుందన్నారు. ప్రతి ఆదివారం బుద్ధ విహార్‌లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించాలని సూచించారు. బుద్ధుడు చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞకుమార్, నాయకులు అబ్బాజి వాగ్మారే, నారాయణ వగ్మారే, బీఎస్ఐ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సెంటర్ కమిటీ అధ్యక్షుడు బాపు జాడే, లుంబిని దీక్ష భూమి అధ్యక్షుడు మనోహర్, జిల్లా కోఆర్డినేటర్ దుర్గం తిరుపతి, కార్యదర్శి దుర్గం సుధాకర్, మాజీ గౌరవ అధ్యక్షుడు పుల్లయ్య, జైరాం ఉప్రే, దిలీప్ జాడే, తుకారాం చునర్కార్, వినేష్ ఉప్రే, సంతోష్ జాడే, హేమంత్ షిండే, శ్యామ్ రావు పాల్గొన్నారు.

జిల్లా కమిటీ ఎన్నిక

బౌద్ధ మహాసభ జిల్లా కమిటీ అధ్యక్షునిగా అశోక్ మహుల్కర్, ఎంపిక కాగా ఉపాధ్యక్షులుగా వినేష్, ప్రేమ్ కుమార్, కోశాధికారిగా తిరుపతి, సెక్రటరీలుగా రాజారామ్, కోటేష్, జైపాల్, నాందేవ్, ఆర్గనైజర్లుగా బింబిసార, జయరాం, మారుతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పుల్లయ్య, నరసయ్య ఎంపిక అయ్యారు.

కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సీఐటీయూ)లో చేరికలు



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న సివిక్ కాంట్రాక్టు డ్రైవర్లు సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటం చేస్తున్న కాంట్రాక్టు కార్మిక సంఘం (సీఐటీయూ)లో ఆదివారం పలువురు చేరారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు వేల్పుల కుమారి, గట్టు మహేందర్ ఆధ్వర్యంలో కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు దూల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను వెట్టి చాకిరి చేయిస్తూ, కనీస వేతనాలు కూడా ఇవ్వకుండా, ఆ ఇచ్చే అరకొర వేతనాలను కూడా సమయానికి ఇచ్చే పరిస్థితి లేదని విమర్శించారు. ఒకవైపు సింగరేణి యాజమాన్యం 18 రోజుల సమ్మెలో చేసిన అగ్రిమెంటులోని అంశాలను పూర్తిస్థాయిలో ఇప్పటి వరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తుంటే, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల జీఓను 2021 జూన్‌లో విడుదల చేసిన ఇప్పటివరకు గెజిట్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. దీనివలన కార్మికుల వేతనాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జీఓల ప్రకారం వేతనాలు పొందాల్సిన దుస్థితిలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఉన్నారని వాపోయారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా కార్మిక చట్టాలను మారుస్తూ, జాతీయ కనీస వేతనం రూ.178గా నిర్ణయించి, 12గంటల పని విధానానికి తెరలేపుతూ మళ్లీ కార్మికులను బానిసత్వంలోకి నెట్టాలని ప్రయత్నాలు చేస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో కార్మికులందరూ కూడా ఐక్యంగా ముందుకు వచ్చి, పోరాటాలు చేస్తేనే కార్మికుల హక్కులు గానీ, వేతనాలు గాని పెరిగే అవకాశం ఉందని, దాని కోసం కార్మిక వర్గం మరో మహత్తర పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సివిల్ కాంట్రాక్టు డ్రైవర్ల నూతన కమిటీని కూడా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అంకుస్, కార్యదర్శిగా రంజిత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు నాగరాజు, ఐలయ్య పాల్గొన్నారు.

ఓసీలో డీడీఎంఎస్ పర్యటన

నవతెలంగాణ-మందమర్రి



డీడీఎంఎస్ ఎలక్ట్రికల్ అధికారి ఓం ప్రకాష్ కేకే ఓసీలో ఆదివారం పర్యటించారు. కేకే ఓసిలో ఉన్నటువంటి యంత్రాల పని తీరు, వాటి నిర్వహణ తీరుని పరిశీలించి అధికారులకు సూచనలు సలహాలను ఇచ్చారు. ఈ సందర్భంగా కేకే ఓసీ ప్రాజెక్ట్ అధికారి రమేష్ ఓం ప్రకాష్‌కి పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిట్ ఇంజనీర్ సూర్య నారాయణ రాజు, మేనేజర్ వీరయ్య, సూపర్‌వైజర్‌లు ఇతర ఉన్నతాదికారులు పాల్గొన్నారు.

అమృత వనానికి మట్టి సేకరణ

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

ఆజాదికా అమృత్ మహోత్సవం సందర్భంగా అమరుల సంస్మరణార్థం చేపట్టనున్న అమృత వన నిర్మాణం కోసం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి లెండుగురే శ్యామ్ రావు ఆధ్వర్యంలో ఆదివారం చింతగూడ గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ మట్టిని సేకరించారు. ముందుగా ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం మేరీ దేశ్ మేరీ మట్టి కలశ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా లెండుగురె శ్యాంరావు మాట్లాడుతూ ప్రధాని మోడి పిలుపు మేరకు ప్రతి ఇంటి నుంచి పిడికెడు మట్టిని సేకరించి ఢిల్లీకి తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్తు అశోక్ కుమార్, నాయకులు లెండుగురే గోపి, లెండుగురే కృష్ణ, సెండే శ్రీహరి, లెండుగురే హలంచు, సంతోష్ పాల్గొన్నారు.

కబ్జా అవుతున్న ప్రభుత్వభూమి కాపాడిన అధికారులు



నవతెలంగాణ-హాజీపూర్

కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని కాజేయడానికి ప్రయత్నించిన కబ్జాదారుల నుంచి తహసీల్దార్ సతీష్ కాపాడారు. మండలంలోని గుడిపేట్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 198,199లో 2 ఎకరాల 20 గుంటల ప్రభుత్వ భూమిలో ట్రాక్టర్‌తో చదును చేస్తున్నారని సమాచరం తెలుసుకున్న ఆయన సర్వేయర్ కృష్ణప్రియ, ఆర్ఐ ప్రభు, రెవెన్యూ సిబ్బందితో వెళ్లి ప్రభుత్వ భూమిలో ఏం చేస్తున్నారని సదరు కబ్జాదారులను అడగగా మాకు కరీంనగర్ చెందిన వేణు అనే వ్యక్తి అమ్మేడని అతను భూమికి సంబంధించిన పాస్ బుక్, పహానిలు మాకు చూపించాడని మేము భయానా కూడా ఇచ్చామని తెలిపడంతో రెవెన్య సిబ్బంది ఆవక్కయ్యారు. రెవెన్యూ అధికారులు ఇది ప్రభుత్వ భూమి అని చెప్పడంతో వారు చేసేది ఏమి లేక ట్రాక్టర్ తీసుకొని వెళ్ళిపోయారు. ప్రభుత్వ ఆదాయాన్ని గానీ, ప్రభుత్వ భూములను గానీ దుర్వినియోగం చేస్తే ఎంతటివారైనా విడిచి పెట్టేది లేదన్నారు. భూకబ్జాలు, వెంచర్లు, ప్లాట్లు చేసి అమ్మిన వారిపై కఠినమైన చర్యలుతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని రెవిన్యూ అధికారులు తెలిపారు.

బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిక



నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు (టి) నియోజకవర్గానికి పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆదివారం హైద్రాబాద్‌లో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీ రాష్ట్రకార్యవర్గసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు నాయకత్వంలో బెజ్జూరు మాజీ ఎంపిపి కొప్పుల శంకర్, సీనియర్ నాయకులు డుబ్బుల జనార్దన్, చౌదరి రాజన్న, మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ దెబ్బటి జలపతిలు బీజేపీలో చేరగా, వీరికి రఘునందన్‌రావు పార్టీ కండువాలు కప్పారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో సిర్పూరులో బీజేపీని గెలిపించేందుకు సంఘటితంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ వీరభద్రచారి, జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల విశ్వేశ్వర్‌రావు, పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్, నాయకులు దెబ్బటి శ్రీనివాస్, సీహెచ్ సత్యనారాయణ, శ్రీమన్నారాయణ, కిషోర్, రామకృష్ణ గుప్తా పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని రేండ్లగూడ గ్రామంలో గ్రామస్తులు అందరూ కలిసి నిర్మిస్తున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. శ్రీ గొల్లపెల్లి రామనంద చార్య స్వామి ప్రత్యేక పూజలు, హోమం చేసి భూమిపూజ నిర్వహించారు. ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రేండ్లగూడ గ్రామ సర్పంచ్ అశారజ్, జన్నారం జడ్పీటీసీ ఎర్ర చంద్ర శేఖర్, ఎంపీటీసీ మమత కరుణాకర్, ఏనుగు సుభాష్‌రెడ్డి, చేట్ పెల్లి గంగయ్య, అల్లం లచ్చన్న, మిక్కిలినేని రాజశేఖర్, ఆలయ నిర్మాణ కమిటి మెండే సురేష్ , సీహెచ్ రాజన్న, మహేష్, గోనె సత్యం, మోహన్, రాజేశం పాల్గొన్నారు.

రేపు సిర్పూర్(యు)లో కబడ్డీ ఎంపిక పోటీలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో రేపు అనగా మంగళవారం సిర్పూర్(యు) లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో అండర్ 17, 14 బాల బాలికల కబడ్డీ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా పాఠశాలల క్రీడల ప్రధాన కార్యదర్శి సాంబశివరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల బాల బాలికలు పాల్గొనవచ్చని ప్రధానోపాధ్యాయులు వెంకటస్వామిని సంప్రదించవచ్చని ఆయన ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ధర్మారావు 9441734946 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు

'సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె చేస్తాం'

వతెలంగాణ-కౌటాల

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె చేస్తామని గిరిజన హాస్టల్ వర్కర్స్ మొగడ్‌దగడ్ గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూసం నాందేవ్‌కు ఆదివారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా హాస్టల్ వర్కర్ కె సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ పనిచేస్తున్న మాకు ఈ నెల 17వ తేదీలోపు మా సమస్యలను పరిష్కరించాలని, పరిష్కరించని యెడల ఈ నెల 18వ తేదీ నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తామన్నారు. ఆయన వెంట సుక్కు, సంజీవ్ ఉన్నారు.

మండలవాసికి రాష్ట్ర స్థాయి అవార్డు

నవతెలంగాణ-జన్నారం



రాష్ట్ర స్థాయి బెస్ట్ మోటివేషనల్ స్పీకర్ అండ్ ట్రైనర్ అవార్డును మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన సునీల్ కుమార్ గాజుల ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు బీవీ పట్టాభిరామ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని హరి హరా కళాభవన్‌లో జరిగిన ఇంపాక్ట్ ఫౌండేషన్ ప్రోగ్రాంలో రాష్ట్ర స్థాయి అవార్డును అందుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించి సేవలు చేసినందుకు గంపా నాగేశ్వరరావు ఇంపాక్ట్ ఫౌండేషన్ నుంచి ఎంపిక చేశారు. ఈయన జిల్లాతో పాటూ తెలుగు రాష్ట్రాల్లో అనేక జిల్లాల్లో విద్యార్థులకు మోటివేషనల్ తరగతులు నిర్వహించారు.

ప్రయాణికులకు ఇబ్బందిగా మారిన పశువులు

నవతెలంగాణ-రామకృష్ణాపూర్



పట్టణంలోని స్థానిక రాజీవ్ చౌక్‌లో రోడ్ల మీద ఆవులు ఉండటంతో ప్రయాణికులకు ఇబ్బందికరంగా మరుతోంది. పశువులు రోడ్ల మీద మందలు మందలుగా ఉండటంతో ప్రమాదాలకు గురవుతున్నారు. పాఠశాలలకు వెళ్లే పిల్లలు, మార్కెట్‌కు వల్లే వారిని వెంబడిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నాయి. రాత్రి సమయంలో రోడ్లపై పడుకుంటే డ్యూటికి వెళ్లి వచ్చే వాహనదారులకు అడ్డంగా రావడంతో కింద పడి గాయాలపాలవుతున్నారు. ఇప్పటికైనా వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పశువుల యజమానులను పిలిపించి రోడ్లపై వదలకుండా చొరవ తీసుకోవాలని యజమానులు లేని పశువులను సమీపంలో ఉన్న గోశాలకు తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలి

- పట్టాలు ఇచ్చేంత వరకు పోరాటం ఆగదు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి

నవతెలంగాణ-చెన్నూర్



మండలంలోని బావు రావుపేట శివారు సర్వేనెంబర్ 8లో కొనసాగుతున్న పోరాటం చాకలి ఐలమ్మ సూర్తితో ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. ఆదివారం భూ పోరాట క్షేత్రంలో చిట్యాల ఐలమ్మ 38వ వర్ధంతి సభను సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కమిటి సభ్యుడు బోడెంకి చందు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంకె రవి హాజరయ్యారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఐలమ్మ స్ఫూర్తిని ఇండ్ల స్థలాల పోరటంలో కనసాగించాన్నారు. పేదలు గుడిసెలేసుకొని ఐదు నెలలుగా నివసిస్తా ఉంటే భూకబ్జా దారులు, గుడిసెలను కూల్చి కాల్చి వేయడం,పేదలు నిత్యవసర సరుకులు, డబ్బులు మంటల్లో కాలిపోయినా ఇప్పటివరకు భూకబ్జా దారులు పైన కేసులు నమోదు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పేద ప్రజల మీద పెట్రోల్‌తో దాడి చేసిన పట్టించుకోని పోలీసు యంత్రాంగం, ప్రభుత్వం జోక్యం చేసుకొని భూకబ్జాదారులు, గుండాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పైఅధికారుల దృష్టికి తీసుకెళ్తామని, అంతేగాకుండా జిల్లావ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు దాసరి రాజేశ్వరి, పట్టణ కార్యదర్శి ఎండి అవేశ్, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ సభ్యులు ఉమారాణి, మనక్క, సరిత, సమ్మక్క, భూదేవి, రేణుక, రుక్సానా, మధుకర్, నాగేష్, పాల్గొన్నారు.

నస్పూర్ : తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ జీవితం యావత్ సమాజానికే ఆదర్శమని అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా ఆదివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ విముక్తి ఉద్యమంలో నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందేందుకు భూమి కోసం, భుక్తి కోసం రైతాంగ విముక్తి కోసం చేసిన సాయుధ పోరాటంలో అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటానికి దిశానిర్దేశం చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. దేశ్ ముఖ్ ను ఎదిరించిన వైనం మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని అన్నారు. 1940లో బడుగు బలహీన వర్గాల కోసం, దుక్కి దున్నే వాడిదే భూమి అనే నినాదంతో భూస్వాములకు, రజాకార్ల అఘాయిత్యాలకు, ఆగడాలకు ఎదురు నిలిచిందని అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి, జయంతి సభలను ప్రభుత్వం అధికారికంగా చేపట్టడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఉద్యోగులు భాగ్యవతి, కిజియ రాణి, మోసిన్, బ్రహ్మజ, శ్రీహరి, వెంకటేష్, సుధారాణి, బొడ్డు శ్రీనివాస్, మంచిర్యాల పట్టణ రజక సంఘం ఉపాధ్యక్షులు నిమ్మరాజుల కుమార్, వృత్తిదారుల సంఘం, జిల్లా అధ్యక్షులు తంగళ్లపెల్లి వెంకటేశ్, రజక సంఘం ముఖ్య సలహాదారు, మీడియా ప్రతినిధి నేరెళ్ల రమేశ్, ఉపాధ్యక్షులు నల్లూరి మల్లయ్య, పోచంపెల్లి ధర్మయ్య, నాయకులు పున్నం మధు పాల్గొన్నారు.

దండేపల్లి : తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమంలో పాల్గొని కీలక పాత్ర పోషించి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో ఎందరికో స్ఫూర్తి నింపి రజాకార్ల గుండెల్లో దడ పుట్టించిన ఐలమ్మ వర్ధంతి వేడుకలను దండేపల్లి మండల కేంద్రం, తాళ్ళపెట్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి రజక సంఘం నాయకులు కటుకూరి రాజన్న, పుట్టపాక తిరుపతి, అల్వాల సత్యం పాల్గొన్నారు.



నస్పూర్ లో..



దండేపల్లిలో..

మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావుకు ఘన స్వాగతం

- మంచిర్యాల వరకు భారీ ర్యాలీ



నవతెలంగాణ-దండేపల్లి/ హాజీపూర్

కాంగ్రెస్ జాతీయ నాయకత్వం మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును ఎన్నికల వ్యూహాత్మక కమిటీ చైర్మన్‌గా నియమించిన మొదటిసారి జిల్లాకు వస్తున్న ఆయనకు ఆదివారం మండలంలోని గూడెం వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాల, శాలువాలతో సత్కరించారు. అనంతరం గూడెంలోని సాయిబాబా అయ్యప్ప స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ ర్యాలీతో మంచిర్యాలకు బయలుదేరారు. ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసుగిపోయారని వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అమలకు సాధ్యం కాని పథకాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సంక్షేమ పథకాల్లో కూడా ప్రజలపై పక్షపాత వైఖరి చూపెడుతున్నారని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలోనే ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర పాలన అదుపు తప్పిందని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అందుకుగాను పార్టీ నాయకత్వం తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను నెరవేరుస్తానని తెలిపారు. లక్షెట్టిపేట, హాజీపూర్, మంచిర్యాల మండలాల ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ పూలమాలలు శాలువాతులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీల రాజ్యాధికారమే ధ్యేయంగా రిలే దీక్ష



నవతెలంగాణ-నస్పూర్

బీసీల రాజ్యాధికారమే ధ్యేయంగా సోమవారం మంచిర్యాల ఐబీ చౌరస్తాలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్నట్లు బీసీ ఐక్యవేదిక కన్వీనర్లు వడ్డేపల్లి మనోహర్, రంగు రాజేశం తెలిపారు. ఆదివారం సిసిసి శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రాణ త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం జరగడం లేదని ఆరోపించారు. మంచిర్యాల నియోజకవర్గంలో ఒక శాతం కూడా జనాభా లేని పెత్తందారుల పాలన కొనసాగుతుందని, అధిక శాతంలో ఉన్న బీసీలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా పార్టీల నాయకులు పునరాలోచించి బీసీలకు టికెట్ కేటాయించాలని, లేనిచో బీసీలందరూ ఏకమై బీసీ సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తిని స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలబెట్టి గెలిపించుకుంటామని హెచ్చరించారు. పెత్తందార్ల పాలనలో బీసీలకు న్యాయం జరగడం లేదని, బీసీలు అణిచివేయబడుతున్నారని, బీసీలు అభివృద్ధి పథంలో నడవాలంటే బీసీ సామాజిక వర్గానికి ఓటు వేసి గెలిపించుకోవాలని అన్నారు. మంచిర్యాల జిల్లా ఐబి చౌరస్తాలో సోమవారం నిర్వహించే రిలే నిరాహార దీక్షకు అన్ని వర్గాల నాయకులు, ప్రజలు, కుల సంఘాలు విద్యావేత్తలు, వ్యాపారవేత్తలు, యువత పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు గాజుల ముఖేష్ గౌడ్, రాజ్ కిరణ్, డా. రఘునందన్, నీలి శ్రీనివాస్, కుంచె భూపతి, తోట శ్రీనివాస్, అగల్ డ్యూటీ రాజు, ఆకుల అశోక్, అంజన్న, రూపాదేవి, సోమన్న, రాజన్న, మొండయ్య, సమ్మయ్య, నాగరాజు, మల్లయ్య పాల్గొన్నారు.

పారదర్శకంగా శాంపిల్ మజ్దూర్ పరీక్ష



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియా జీఎం బి.సంజీవరెడ్డి ఆదేశాల మేరకు సింగరేణి ఉన్నత పాఠశాల సీసీసీలో ఆదివారం శాంపిల్ మజ్దూర్ ఇంటర్నల్ ఉద్యోగానికి(1) పరీక్షను ఎస్ఓ టు జీఎం రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పరీక్షకు 109 మంది అభ్యర్థులకు గాను 77 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అభ్యర్థుల సమక్షంలో లాటరీ పద్ధతిలో పరీక్షా పత్రాన్ని ఎంపిక చేశారు. పరీక్ష అనంతరం తుది ఫలితాలను కూడా విడుదల చేశారు. ఉద్యోగానికి ఎంపికైన వారి పేరును సింగరేణి పాఠశాల నోటీస్ బోర్డ్‌పై అంటించారు. ఈ పరీక్షను పర్యవేక్షించడానికి డీజీఎంలు అరవింద రావు, చిరంజీవులు, ఇన్‌ఛార్జి క్వాలిటీ హనుమాన్ గౌడ్, డీవై పీఎంలు రాజేశ్వరరావు,రాజేష్, దేవేందర్‌రెడ్డి, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రాధా కృష్ణ మూర్తి, పీఓఏ బాపయ్య, సీనియర్ అసిస్టెంట్లు వెంకటాద్రి, అరుంధతి పాల్గొన్నారు.

నేతకాని సంస్కృతిని కాపాడుకుందాం

- ప్రొఫెసర్ జాడి ముసలయ్య

నవతెలంగాణ-జన్నారం



నేతకాని కుల ఆచార సంప్రదాయాలను, సంస్కృతిని భావితరాలకు అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ జాడి ముసలయ్య అన్నారు. పొలాల అమావాస్య సంబరాలు కార్యక్రమం, నేతకాని మహర్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత అధ్యక్షతన మండల కేంద్రంలోని అర్అర్ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ జాడి ముసలయ్య పాల్గొని మాట్లాడుతూ నేతకాని కుల చరిత్రను వివరించారు. మన పూర్వీకులు నేత అనే వృత్తిని దైవంగా భావించేవారు. ప్రకృతిని పూజించేవారు. పొలాల అమావాస్య రోజు తమ పూర్వీకులకు పితృ తర్పణం చేస్తారని, ఎద్దులను పూజించటం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. అనంతరం, తెలంగాణ రాష్ట్ర ఐటీడీఏ ఎస్ఈ మురిమడుల శంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ సంపాదించిన ఆదాయం నుంచి కొంత మొత్తాన్ని తమ సమాజానికి వెచ్చించాలని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. సమావేశం అనంతరం రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు మురిమడుగుల రమేశ్, రాజయ్య, దుర్గం శ్రీనివాస్, తుంగూరి వెంకట్ రాజం. లను సన్మానించారు. ఈ సమావేశంలో నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేశ్, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న, నాయకులు, నేతకాని సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, దుర్గం గోపాల్, రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్ బోర్లకుంట ప్రభుదాస్, జాడి మురళీ, తల్లపెల్లి ప్రకాష్ నాయక్, రామటెంకి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వినాయక మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-తాండూర్

బెల్లంపల్లి పట్టణంలో, వినాయక నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసే మండపాలలో ప్రభుత్వ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీఐ శంకరయ్య తెలిపారు. ఆదివారం బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో వినాయక మండపాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వినాయక మండపం నిర్వాహకులు ముందస్తుగా ఆన్‌లైన్‌లో మండపం నిర్వహణకు దరఖాస్తు చేసుకుని అందుకు సంబంధించిన పత్రాన్ని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అందజేయాలన్నారు. మండప నిర్వాహకులు తప్పనిసరిగా విద్యుత్ అధికారుల అనుమతి తీసుకోవాలని తెలిపారు. నవరాత్రులలో భాగంగా, నిమజ్జన సమయంలో డీజె సౌండ్ పెట్టడానికి నిబంధనల ప్రకారం ఎటువంటి అనుమతులు లేవన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా మండపాల వద్ద అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మండప నిర్వాహణ కమిటీలో ముఖ్య సభ్యుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లు విధిగా పోలీస్ స్టేషన్‌లో ఇవ్వాలనితెలిపారు. నవరాత్రుల సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండపాల నిర్వాహకులు, ఎస్సై ప్రవీణ్ కుమార్, విక్టర్ పాల్గొన్నారు.



పోరాట ఫలితంగానే ఒకే దఫా వేజ్ బోర్డు ఏరియర్స్

- దిగి వచ్చిన యాజమాన్యం, 21 చెల్లింపుకు అగీకారం

నవతెలంగాణ-మందమర్రి



పోరాటాలతోనే సింగరేణి యాజమాన్యం దిగి వచ్చిందని ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. ఆదివారం ఏఐటీయూసీ కార్యాలయంలో మందమర్రి, ఆర్కేపి, బెల్లంపల్లి బ్రాంచ్ నాయకులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ కోలిండియా కార్మికులకు ఏరియర్స్ ఒకే దఫా చెల్లించినప్పటికీ సింగరేణి 11వ వేజ్ బోర్డు 23 నెలల ఏరియల్స్ ఇవ్వడంలో ఆలస్యం అయినందువల్ల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టామన్నారు. యాజమాన్యం రెండు దఫాలలో చెల్లిస్తామని తెలిపారని, ఈ ప్రకటనకు వ్యతిరేకంగా ఏరియర్స్ మొత్తాన్ని ఒకే దఫాలో చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గనులపై ధర్నాలు, నల్ల బ్యాడ్జీలతో నిరసనలు, జీఎం కార్యాలయాల ముట్టడి, నిరాహార దీక్షలు చేసిన ఫలితంగానే యాజమాన్యం దిగివచ్చి సెప్టెంబర్ 09న ఎస్‌సీడబ్ల్యూయు - ఏఐటీయూసీ అధ్యక్షులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్‌లు డైరెక్టర్ బలరాం నాయక్‌తో జరిపిన చర్చలలో 23 నెలల ఏరియర్స్ మొత్తాన్ని ఒకే దఫాగా సెప్టెంబర్ 21న చెల్లిస్తామని అంగీకరించారని తెలిపారు. మైనింగ్ స్టాఫ్ ట్రేడ్స్‌మెన్స్ దిగిపోయిన కార్మికులను విటిసిలో తీసుకోవడాన్ని కూడా వ్యతిరేకిస్తూ శనివారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు నిరాహార దీక్ష చేసామని దీనిపై స్పందించిన డైరెక్టర్ బలరాం నాయక్ పాత సర్క్యులర్ రద్దు చేసి కొత్త సర్క్యులర్ రిలీజ్ చేశారని తెలిపారన్నారు. కావున కార్మికుల ఐక్య పోరాటాలతోనే హక్కులు సాధ్యమైదని మరోసారి ఋజువైందన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ దశల వారి పోరాటాల పిలుపులో కలిసి వచ్చిన కార్మిక లోకానికి విప్లవ వందనాలు తెలిపారు. ఏరియర్స్ ఇచ్చే విషయంలో కార్మికులపై పక్షపాతం చూపిన టీబీజీకేఎస్ నాయకులు ఒకరు కేసీఆర్‌తో మాట్లాడామని మరొకరు ఎమ్మెల్సీ కవితతో మాట్లాడామని తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. టీబీజీకేఎస్ నాయకులకు రానున్న రోజుల్లో కార్మికులే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గుర్తింపు సంఘంకు ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలుపరచాలని సొంతింటి పథకాన్ని వెంటనే అమలు చేయాలని, సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలని, మారు పేర్లు మార్చాలని, 35 నుంచి 40 సంవత్సరాల వయసుకు పెంచాలని, ఇన్కమ్ టాక్స్ స్పేర్స్‌పై అలవెన్స్‌లు కార్మికులకు కూడా చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ వేతనాలు ఇచ్చి పర్మినెంట్ చేయాలని, 35శాతం లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జెట్టి మల్లయ్య, పెద్దపెల్లి బానయ్య, బ్రాంచ్ సభ్యులు పాల్గొన్నారు.

నస్పూర్ : ఏఐటీయూసీ నాయకుల పోరాట ఫలితంగానే 11వ వేజ్ బోర్డు సంబంధించిన 23 నెలల ఎరియర్స్ మొత్తాన్ని ఒకే దఫాలో చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించినట్టు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కే.వీరభద్రయ్య, మస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీ సైదా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండు దఫాలుగా చెల్లిస్తామని ప్రకటిస్తే తమ సంఘం వ్యతిరేకించిందని తెలిపారు. దీంతో ఈ నెల 21వ తేదీన మొత్తం బకాయిలు చెల్లించేందుకు అంగీకారం తెలిపిందని వివరించారు. ఈనాడు గుర్తింపు సంఘం నాయకులు యాజమాన్యం రెండు దఫాలుగా వేజ్ బోర్డు ఏరియర్స్ చెల్లిస్తామని ప్రకటిస్తే కనీసం వ్యతిరేకించకుండా ఇప్పుడు మా నాయకత్వం వల్లనే ఒకేదాఫా చెల్లిస్తున్నామని ప్రకటించుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

నవతెలంగాణ-లక్ష్మణచాంద



మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు చెవ్వ నచ్చేందర్ ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందారు. ఆదివారం ముదిరాజ్ సంఘ సభ్యులు, జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్‌లు నచ్చేందర్‌ను ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

అమ్మవారి సన్నిధిలో ఎంపీ పూజలు

నవతెలంగాణ-బాసర

సరస్వతిదేవి అమ్మవారిని ఆదివారం రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న వీరిని ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో రాజ్యసభ సభ్యుడి మనవరాలికి అక్షరాభ్యాస పూజలు జరిపించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. వీరికి ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



కూలిని కల్వర్టు.. నిలిచిన రాకపోకలు..



నవతెలంగాణ-తలమడుగు

ఆదిలాబాద్ నుంచి మహోర్, నాందేడ్ వెళ్లే అంతర్‌రాష్ట్ర రహదారిలో ఆదివారం కల్వర్టు కూలిపోవడంతో వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని లక్ష్మీపూర్ సరిహద్దులోని కల్వర్టు కూలిపోయింది. అంతర్ రాష్ట్ర రహదారి పనులు కొనసాగుతున్నప్పటికి కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అది కూలిపోయింది. కాంట్రాక్టర్ సకాలంలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసినప్పటికీ కల్వర్టుల నిర్మాణం చేపట్టకపోవడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. అక్కడి స్థానికులు దానిని గమనించి, ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. వెంటనే అధికారులకు సమాచారం అందించడంతో కాంట్రాక్టర్, ఆర్ అండ్ బి అధికారులు చేరుకొని తాత్కాలికంగా రోడ్డు వేసి రాకపోకలను పునరుద్ధరించారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



నవతెలంగాణ-బాసర

ఆలయాల పునర్నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మాదాపూర్ హనుమాన్ ఆలయాన్ని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ప్రారంభించారు. దేవాదాయ శాఖ నుంచి మంజూరైన రూ.13 లక్షలతో పునర్నిర్మించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. దశలవారీగా ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణరావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ వెంకటేష్‌గౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ రామారావు, ఆలయ పాలక మాజీ సభ్యుడు మల్కన్నా యాదవ్, మాజీ ఉపసర్పంచ్ లాల్మియా, ఆలయ కమిటీ అధ్యక్షుడు యోగేష్, కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా సాగేందుకు శిక్షణలు : ఎస్పీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాబోయే ఎన్నికలను సజావుగా నిర్వహించేల పోలీసు అధికారులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని పోలీసు హెడ్ క్వార్టర్‌లో నిర్వహించిన సమావేశంలో పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీసుల విధి, విధానాలు ఎన్నికల అధికారుల ఆధీనంలో ఉండి, ఎటువంటి చర్యలు తీసుకుంటూ పూర్తి చేయాలనే నియమ నిబంధనలతో కూడిన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సోషల్ మీడియాపై నిఘా, సాధారణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్‌బాక్స్ భద్రపరిచే ప్రదేశం, ఎన్నికలు కౌంటింగ్ నిర్వహించే ప్రదేశాలు, ఎన్నికల సమయంలో భద్రతా నియమావళి ఇతర శాఖల సమన్వయం తదితర అంశాలపై చర్చించామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి 24 గంటల పాటు సీసీ కెమెరాలతో పర్యటిస్తున్నామని తెలిపారు. రెవెన్యూ, పోలీస్, ఫారెస్ట్, ఎక్సైజ్, కమర్షియల్ టాక్స్, ఇన్కమ్ టాక్స్, ఇతర శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరపాలి..

ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇరువు వర్గాల మత పెద్దలతో శాంతి కమిటీ నియమించి పర్యవేక్షించాలని ఎస్పీ అధికారులకు సూచించారు. ప్రజలకు ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణంలో పండుగలు నిర్వహించేలా పకడ్బందీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో డీఎండబ్ల్యూ రాథోడ్ రమేష్, డీఎస్పీలు సీహెచ్ నాగేందర్, వి ఉమేందర్, సీహెచ్ శ్రీనివాస్, జి, పోతారం శ్రీనివాస్, సీఐలు పాల్గొన్నారు.

మేరు కుల గణనకు కులస్తులు సహకరించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మేరు కుల గణనకు కులస్తులు సహకరించాలని సంఘం సభ్యులు కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ భవన్‌లో మేరు సంఘ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సంఘ సభ్యులు చర్చించారు. పట్టణ ఎన్నికల నిర్వహణ, ఓటర్ల నమోదు, నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల తేదీతో పాటు కులస్తుల సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. త్వరలో పట్టణ కమిటీ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

తెలంగాణ పోరాటంలో తొలి మహిళ చాకలి ఐలమ్మ

- అధికారిక వర్ధంతి వేడుకల్లో కలెక్టర్, ఎమ్మెల్యే
- నివాళులర్పించిన ఆయా పార్టీలు, సంఘాల నాయకులు



ఆదిలాబాద్‌లో...

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న తొలి మహిళ చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా రిమ్స్ ఆవరణలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి కలెక్టర్, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, కులసంఘాల ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న తొలి మహిళ చాకలి ఐలమ్మ అని కొనియాడారు. రాష్ట్రం ఏర్పాడిన తరువాత స్వాతంత్ర్య సమరయోధుల జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన ఐలమ్మ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. బీసీ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక కృషి చేస్తుందని, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నదని వివరించారు. అర్హులైన బీసీ లబ్దిదారులకు రూ.లక్ష ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రిమ్స్ ఆవరణలో నూతన విగ్రహ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆమెను స్మరించుకొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్త, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజలింగం, బీసీ, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



దిలావర్‌పూర్‌లో

తలమడుగులో...

మండలకేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆదివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నేతుల గంగన్న, గ్రామస్తులు లింగన్న, ఆనంద్, రవి, ధర్మం, ఎడ్వెల్లి లింగన్న, బుచ్చన్న, జక్కుల ఆశన్న, విజయ్, భూమన్న గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో...

బీజేపీ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మకు నివాళులర్పించారు. రిమ్స్ ఎదుట గల ఐలమ్మ విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ పూలమాలలు వేసి ఆమె పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాకటి దశరథ్, సంతోష్, దయాకర్, సుభాష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

రిమ్స్ ఎదుట రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు కంది శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షులు చిక్కాల దత్తు, సభ్యులు, కాంగ్రెస్ నాయకులు నాగర్కర్ శంకర్ పాల్గొన్నారు.

నార్నూర్‌లో...

మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను బహుజన జాగృతి సేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలమ్మ చేసిన సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో బహుజన జాగృతి సేన జిల్లా కార్యదర్శి ఝాడే నాందేవ్, దుర్గే సంతోష్, దుర్గే గౌతమ్, పూసం దేవ్‌రావు, దయాసాగర్, కళ్యాణ్ ఉన్నారు.

బాసర : మండల కేంద్రంలో ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గణేష్‌నగర్ కాలనీలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు సాయినాథ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన తెగువను తెలంగాణ సమాజం మరువదాని అన్నారు. కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు గంగాధర్, పోశెట్టి, సాయినాథ్ పాల్గొన్నారు.

దిలావర్‌పూర్‌లో..

చాకలి ఐలమ్మ త్యాగం మరువలేదని సర్పంచ్ వీరేష్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రజక సంఘం సభ్యులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రాంత ప్రజలను బానిస బ్రతుకుల నుంచి విముక్తి పొందడానికి చాకలి ఐలమ్మ చేసిన త్యాగం చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. తెలంగాణ సాధనలో ఐలమ్మ సేవలు మరువలేవని అన్నారు. ఆమె త్యాగం చిరకాలం ప్రజల గుండెల్లో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాల్దె అక్షర అనిల్, నిరంజన్‌రెడ్డి, రజక సంఘం నాయకులు అర్గుల రమణ, సకాపురం లక్ష్మణ్, పెద్ద ముత్యం, రాజు, సాయన్న, భూమున్న, ముత్యం, సాయి పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్‌లో...

తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ ఆశయాలను ధర్మసమాజ్ పార్టీ ద్వారా నెరవేరుస్తామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి గణేష్ మహరాజ్ అన్నారు. ఆదివారం రిమ్స్ ఎదుట ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ధర్మ సమాజ్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యాన్ని స్థాపించడమే ఐలమ్మకు ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. తెలంగాణ దొరల చేతిలో బందీ అయిన తెలంగాణను విముక్తి కల్పించి, అణగారిన వర్గాలకు అధికారాన్ని చాకలి ఐలమ్మ స్ఫూర్తితో సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నెల లక్ష్మణ్, మహారాజ్, సంతోష్, రాజీవ్, ఓమన్న, సంతోష్, వినయ్ పాల్గొన్నారు.



ముధోల్‌లో...

ముధోల్‌లో...

మండల కేంద్రమైన ముధోల్‌లో ఆదివారం వీరనారి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వీరనారి ఐలమ్మ తెలంగాణ తెగువ, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పి ఎందరికో ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనిల్, వీడీసీ అధ్యక్షుడు నారాయణ, కార్యదర్శి మైత్రి సాయినాథ్, నాయకులు కోరి పోతన్న, ఓరగంటి జీవన్, సాయినాథ్, మోహన్ యాదవ్, గడ్డం సుభాష్, రజక సంఘం అధ్యక్షులు శ్యామ్, సభ్యులు శివరాం, బాలాజీ, నారాయణ, సాయినాథ్, రాజు, జలన్న, గంగాధర్ పాల్గొన్నారు.

సారంగాపూర్‌లో...

మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రజక సంఘం అధ్యక్షులు సాయినాథ్ మాట్లాడుతూ తెలంగాణ తెగువ, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత ఐలమ్మ అని ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ముత్యం, రాములు, లక్ష్మణ్, రమేష్, ధనరాజ్, కాశీరాం పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌లో...

'ప్రజలకు చేసేందేమి లేదు'

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్



దేశాన్ని ఆరవై ఏండ్లు పాలించిన బీజేపీ, కాంగ్రెస్‌లు ప్రజలకు చేసిందేమీ లేదని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం మావల మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ చేరికల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానికులు భారీ బైక్ ర్యాలీ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జోగు రామన్నపై నల్గొండ గద్దర్ రూపొందించిన పాటను లాంచనంగా ఆవిష్కరించారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు రాకేశ్ రెడ్డి, మోసిన్, ప్రమోద్, పోచ్చన్న, సంజీవ్‌లతో పాటు దాదాపు వంద మంది యువకులు, నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. టీచర్స్ కాలనీకి చెందిన నరేష్‌తో పాటు యువకులు గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత విద్య, వైద్యం, వ్యవసాయం, వృత్తి నైపుణ్య శిక్షణ వంటి రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రాధాన్యతను ఇస్తున్నామని అన్నారు. గతంలో పాలించిన కాంగ్రెస్, ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని అన్నారు. ప్రజారోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ దాదాపు 137 రకాల రక్త పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదో ఆ పార్టీ నాయకులను ప్రశ్నించాలని అన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, సర్పంచ్ ప్రమీల రాజేశ్వర్, జెడ్పీటీసీ నల్ల వనిత రాజేశ్వర్, నాయకులు దర్శనాల ఏవన్, చందాల రాజన్న, సాజిదోద్దీన్, రమేష్ పాల్గొన్నారు.

బోథ్ అసెంబ్లీకి దరఖాస్తు చేసుకున్న బీజేపీ యువనేత సోయం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



బోథ్ అసెంబ్లీ నియోజకవర్గానికి బీజేపీ అభ్యర్థిత్వం కోసం ఆదివారం ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు సోయం బాపురావు తనయుడు బీజేపీ యువనేత సోయం వెంకటేష్ దరఖాస్తు చేసుకున్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో బీజేపీ శ్రేణులు యువ నాయకులతో కలిసి దరఖాస్తు అందజేశారు. తనకు టికెట్టు వస్తే అసెంబ్లీ బరి నుంచి పోటీ చేసి గెలుస్తానని దీమా వ్యక్తం చేశారు. సోయం వెంకటేష్ వెంట ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోర్ల రాజు యాదవ్, నియోజకవర్గ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల కన్వీనర్లు యువ మోర్చా శ్రేణులు ఉన్నారు.

బీజేపీలో చేరికలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసినిరెడ్డి ఆధ్వర్యంలో ఆమె క్యాంపు కార్యాలయంలో చేరికల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని వార్డు నెంబర్ 1కు చెందిన పలువురు మహిళలతో పాటు రూరల్ మండలం మాలేబోరిగాంకు చెందిన యువకులు బీజేపీలోకి చేరారు. వారికి ఆ పార్టీ సీనియర్ నాయకులు గందే విజయ్ కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

చెవిలో పువ్వుతో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరసన

- వారం రోజులైనా స్పందించని ప్రభుత్వం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె కొనసాగగా ఆదివారం ఏడో రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా సమ్మె శిబిరం వద్ద ఉద్యోగులు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ప్రభుత్వ పీఆర్సీ ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీరందరికీ వారి క్యాడర్ ప్రకారం వైద్యారోగ్య శాఖలోని పర్మినెంట్ ఉద్యోగుల బేసిక్ అలవెన్సులు నిర్ణయించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. సమ్మె చేపట్టి వారం రోజులు గడుస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు.

వెంటనే ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మె ఉధృతం చేస్తామని అన్నారు. 510జీవో అమలు కానీ కెడర్లకు బేసిక్ హెచ్‌ఆర్‌ఏ, డీఏ అన్ని కలిపి గ్రాస్ సాలరీ ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్స్ లోని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు ప్రశాంత్ దేసుపండే, కిరణ్, విజయ్, నీల, స్రవంతి, విష్ణు పాల్గొన్నారు.

పెరుగుతన్న ఆన్‌లైన్ మోసాలు

- తాజాగా టెలిగ్రాం ద్వారా రూ.6లక్షలు పోగొట్టుకున్న యువకుడు

నవతెలంగాణ-మందమర్రి

ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా పెరుగుతుంది. ఆండ్రాయిడ్ ఫోన్‌ల వినియోగం కూడా అంతే వృద్ధిచెంది. కొత్త కొత్త యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడంతో ఆశలు చూపి అమాయకులను ఆసరా చేసుకుంటూ సైబర్ నేరగాళ్లు వారి డబ్బులను స్వాహా చేస్తున్నారు. రోజు ఇలాంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నా ప్రజల్లో మాత్రం అత్యాశ కారణంగా మోసాలకు గురవుతున్నారు. ఇలాంటి ఘనటనే మందమర్రిలో జరిగింది. పట్టణానికి చెందిన గణేష్ టెలిగ్రామ్ యాప్ ద్వారా రూ. 6 లక్షల 15 వేలు పోగొట్టుకున్నాడు. వివరాల్లోకి వెళితే యాప్ ద్వారా ఆగస్టు 21న రూ.వెయ్యి పెట్టుబడి పెడితే రూ.300 లాభం వస్తుందని సందేశం వచ్చింది. ఆశతో వేయడంతో వెంటనే రూ.1300 వచ్చాయి. ఇలానే రూ.మూడు వేలకు రూ.900, ఈ విధంగా మొత్తం ఐదు సార్లు టాస్కులు కంప్లీట్ చేయాలనడంతో రూ. 7వేలు, రూ. 20వేలు, రూ. 65వేలు, రూ.1లక్ష 50వేలు, రూ. 2లక్షల50వేలు, రూ. 1లక్షా 50వేలు వేశాడు. ఇంకా వేయాలని చేప్పడంతో మోసానికి గురయ్యానని గ్రహించిన యువకుడు సైబర్ క్రైమ్‌కి ఫిర్యాదు చేశాడు. మొత్తం రూ.6 లక్షల 15 వేల రూపాయలు పోగొట్టుకున్నాడు. ఇదిలా ఉంటే మరో కొత్త మోసానికి పట్టణానికి చెందిన కళ్యాణ్ పార్ట్ టైం జాబ్ పేరుతో రూ. 23 వేలు పెట్టుబడి పెట్టి మోసపోయాడు. ఆదివారం బాధితులు ఇద్దరూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై చంద్రకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా సీఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా సైబర్ క్రైమ్‌కి గురైనట్లయితే 1930 నెంబర్‌కి కాల్ చేయాలని సూచించారు. తెలియని అప్లికేషన్స్ డౌన్లోడ్ చేసుకోవడం కానీ, తెలియని వ్యక్తులకు బ్యాంక్ అకౌంట్ వివరాలు చెప్పడం, తెలియని లింక్స్ ఓపెన్ చేయడం చేయవద్దని సూచించారు.